గ్రీన్ ఇండియాలో భాగస్వాములవుదాం

: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

విశాలాంధ్ర - రేణిగుంట : భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ సామాజిక బాధ్యత తో పర్యావరణ సుస్థిరత పట్ల నిబద్ధతతో పర్యావరణం మరియు ఇంధన సంరక్షణ పట్ల ప్రత్యక్ష్యంగా , పరోక్షంగా కాలుష్య నియంత్రణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని మనం అందరం గ్రీన్ ఇండియాలో భాగస్వాములవుదాం అని రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం జాతీయ రహదారుల వెంబడి దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల మంత్రి రేణిగుంట మండలం కొత్తపాలెం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి వెంబడి మొక్కలు నాటి ప్రారంభించి, రేణిగుంట నుండి -71లోని నాయుడుపేట వరకు 1000 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణానికి హితమైన బయో ఇథనాల్ ఇంధనం వాడకం లోకి తీసుకు వస్తున్నాం, దీనివల్ల కాలుష్యం తగ్గడం, పెట్రోల్ , డీజల్ ధరలు తగ్గతాయి అన్నారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీజీ డైనమిక్ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందుతోందని అన్నారు. ప్రధానమంత్రి ఆలోచనతో నైపుణ్యం తో కూడిన విధానం దేశంలో జాతీయ రహదారుల ఏర్పాటు విస్తరణ జరిగిందని అన్నారు .2014 నుంచి 2023 వరకు కేవలం 9 ఏళ్ల స్వల్ప వ్యవధిలో జాతీయ రహదారుల పొడవు దాదాపు రెట్టింపు అయిందని వివరించారు. తన సామాజిక బాధ్యత కార్యక్రమాల అమలుతో మరియు పర్యావరణ సుస్థిరత పట్ల నిబద్ధతతో పర్యావరణం మరియు ఇంధన సంరక్షణ, ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్గారాలను మరియు కార్బన్ పాదముద్రలను తగ్గించడం కోసం సమర్థవంతంగా పని చేస్తున్నదని, జాతీయ రోడ్డు ప్రాజెక్టులో నరికివేయబడిన ప్రతి చెట్టుకు రెట్టింపు సంఖ్యలో చెట్లను నాటడం ద్వారా పరిహారంగా పూర్తిగా పెరిగిన మరియు పెద్ద సైజు చెట్లు విజయవంతంగా నాటడం జరుగుతున్నదని అన్నారు. పర్యావరణ అనుకూల జాతీయ రహదారులను అభివృద్ధి చేయడానికి ప్లాంటేషన్ డ్రైవ్‌లను చేపట్టిందని, 2016-17 నుండి 2021-22 వరకు నాటిన మొక్కల సంఖ్య గణనీయంగా పెరిగింది. వాహనాల నుంచి వెలువడే ప్రత్యక్ష కాలుష్యం తగ్గించేందుకు 2016-17 నుంచి 2021-22 వరకు దాదాపు 2.74 కోట్ల మొక్కలు నాటి , అన్ని చెట్లు మరియు మొక్కలు 'హరిత్ పాత్' మొబైల్ యాప్ ద్వారా జియో-ట్యాగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. నేడు 300 కంటే ఎక్కువ ప్రాజెక్ట్‌లలో దేశవ్యాప్తంగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహిస్తోందని మరియు ప్రతి ప్రాజెక్ట్‌లో కనీసం 1000 మొక్కలు నాటి నేటి ప్లాంటేషన్ డ్రైవ్‌లో దేశవ్యాప్తంగా 3 లక్షలకు పైగా నాటనున్నామని తెలిపారు. వాతావరణ మార్పు" యొక్క సవాళ్లకు భారత ప్రభుత్వం యొక్క ఖచ్చితమైన ప్రతిస్పందనలలో రండి మనం అందరం కలిసి చేతులు కలపండి మరియు గ్రీన్ ఇండియాలో భాగమవుతాము అని పిలుపునిచ్చారు. పర్యావరణానికి బయో ఇథనాల్ ఇంధనం వాడకం లోకి తీసుకు వస్తున్నాం, దీనివల్ల కాలుష్యం తగ్గడం, పెట్రోల్ , డీజల్ ధరలు తగ్గతాయి అన్నారు.తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ జాతీయ రహదారుల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 17వేల కోట్లు మంజూరు చేసి అభివృద్ధిలో భాగస్వాములైన మీకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరుపతి పార్లమెంటు సభ్యునిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం అని, తిరుపతి నగరానికి మల్టీ ఫెసిలిటీ బస్ స్టేషన్ మంజూరు అంశంపై పరిశీలించాలని కోరారు.శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారులు అద్భుతంగా తీర్చిదిద్దు తున్నారు. ఆయుష్ ఆయుర్వేద సంబంధిత మొక్కలు నాటితే రాబోవు తరాలకు మంచి కలుగుతుందని అన్నారు. ఇక్కడ రహదారి నిర్మాణం వేగవంతం చూస్తే అధికారులను అభినందించకుండా ఉండలేం అన్నారు. గడ్కరీ గారు మనం ఏది అడిగినా వెంటనే వంద శాతం మంజూరు చేసే గుణం వుంది అని , మన సిఎం జగనన్న కు ఆయనపై అపార అభిమానం వుందన్నారు.ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో అధికారులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్ద ఎత్తున భాగస్వామ్యులు అయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు , తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఆం.ప్ర రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డి కె బాలాజీ, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి, ఎన్హెచ్ఏఐ ఆర్. ఓ, విజయవాడ రాకేష్ కుమార్ సింగ్, ఎన్హెచ్ఏఐ అడ్వైసర్ ప్లాంటేషన్ ఏకే జైన్, ఎన్హెచ్ పిడి వెంకటేశ్వర్లు, సిఈ ఎన్హెచ్ రామచంద్ర, మోర్త్ ఆర్ఓ బెహ్రా, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక సాగర్ నెలలోపు సిద్ధం కావల్సిందే: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో ప్రతీష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న వినాయకసాగర్ పనులను మరో నెలలోపు పూర్తి చేయవల్సిందేనని అధికారులకు, కాంట్రాక్టర్లకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. వినాయకసాగర్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం సాయంత్రం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ పరిశీలించారు. ఈ సంధర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చిదిద్దుతున్న వినాయక సాగర్ పనులను వేగవంతం చేయాలన్నారు. వినాయకసాగర్ లోపల ఏర్పాటు చేయనున్న అమ్యూజిమెంట్ పార్క్, రెస్టారెంట్, బోటింగ్ పాయింట్ల ఏర్పాటు, నిర్వహణకు గుత్తేదారులను ఆహ్వానించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయకసాగర్ నిమజ్జనం చేసే స్థలానికి, ఐలాండ్ కి మధ్య క్షీరసాగర మధనం ఆర్ట్ ని ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వినాయక సాగర్ లోపల చక్కని ఆహ్లాదాన్ని పంచే గ్రీనరీని పెంచాలన్నారు. అదేవిధంగా అక్కడ ఏర్పాటు అవుతున్న స్విమ్మింగ్ పూల్ అధునాతనంగా, సౌకర్యవంతంగా అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు. అందమైనకలర్స్ తో వెలుగులు నింపే హై మాస్క్ విద్యుత్ దీపాలను వినాయక సాగర్లో ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వినాయక సాగర్లోకి ఉన్నటువంటి నీటిని పూర్తి స్థాయిలో శుభ్రం చేసే పనులను చేపట్టాలని, నిల్వ ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆగస్ట్ చివరి లోపు పనులు పూర్తి చేసి వినాయక సాగరను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ విజయ్ కుమార్ రెడ్డి, ఏయికామ్ భాలాజీ, కాంట్రాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు

కేంద్ర మంత్రి నితిష్ గడ్కరీకి ఘనస్వాగతం

విశాలాంధ్ర- తిరుపతి : రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల కేంద్ర మంత్రి తిరుపతి జిల్లాలో ఈ నెల జూలై 12 మరియు13 తేదీలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం నేటి బుధవారం సాయంత్రం 4.55 గం. లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న కేంద్ర మంత్రి వారికి ఘన స్వాగతం లభించింది.రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తిరుపతి నగరపాలక మేయర్ శిరీష, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, ఆం.ప్ర రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డి కె బాలాజీ, నగరపాలక కమిషనర్ హరిత, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి, ఎన్హెచ్ఏఐ ఆర్. ఓ, విజయవాడ రాకేష్ కుమార్ సింగ్, చిత్తూరు పిడి కార్తిక్, ఆర్డీవో రామారావు తదితరులు పలువురు బిజెపి ప్రతినిధులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

మద్దు లక్ష్మమ్మ అంత్యక్రియల్లో బొల్లినేని

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి పంచాయతీ ఇసుకగుంట గ్రామ నివాసి మద్దు లక్ష్మమ్మ అంత్యక్రియల్లో బుధవారం ప్రముఖ సంఘ సేవకులు, రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు పాల్గొన్నారు. మద్దు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జగన్నాథంనాయుడు ఇసుకగుంటకు వెళ్లి లక్ష్మమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను పారదర్శకంగా చేపట్టాలి

విశాలాంధ్ర-కోట : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని అంబుడ్స్ పర్సన్ రాసానాయుడు పేర్కొన్నారు.స్థానిక ఎం.ఆర్.సి భవనంలో బుధవారం ఏపీవో లతో టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతతో పాటు అవసరమైన చోట పనులను గుర్తించి కూలీలకు ఉపాధి చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోట, వాకాడు,చిట్టమూరు ఏపీవోలు నీలిమ,విజయమ్మ,చిన్నయ్య. టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్ర సహాయకులుపాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై వాలంటీర్లు నిరసన

విశాలాంధ్ర - వాకాడు : పవన్ వ్యాఖ్యలపై వాలంటీర్లు నిరసన చేసిన సంఘటన మండల పరిది లోని జమీన్ కొత్తపాలెంలో బుధవారం చోటు చేసుకుంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనం క్షేమం కొరకు ఆయన పార్టీ పెట్టలేదాన్ని వారు అన్నారు, జనాన్ని బాగు చేసేవాడు అయితే జనం కోసం సంక్షేమ పథకాలను అందిస్తున్న వాలంటీర్లపై ఆలా మాట్లాడి ఉండేవాడు కాదన్నారు, పరిపాలన అనుభవం ఉండేవారు ఎవరు అలా మాట్లాడరని వారు అయన మాటలు పై ఖండించి నిరసన వ్యక్తం చేశారు, అతను బ్రతకడానికి సినిమాలో ఎట్టా నటిస్తాడో రాజకీయంలో కొచ్చిన అదే నాటకం చేసేవాడేనని జనం గురించి పట్టించుకునే వాడు పవన్ కళ్యాణ్ కాదని వారు విమర్శించారు పేరుకే జనసేన జనాలు ప్రాణం తీసే నాయకుడన్నారు జనం కోసం పని చేసే వాలంటీర్ లను ఇంకా జనం కోసం సేవలు చేయాలని ప్రోత్సహించాలి గాని ఇలా విమర్శించరన్నారు మన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రం లోని పేద బడుగు బలహీన వర్గాల వారికి పార్టీలకుకులలకు మతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తుంటే వాటిని సేవా భావం కలిగి జనాలకు అందిస్తున్న వాలంటరీ వ్యవస్థ పై అవగాహన లేనివాడిగా మాట్లాడుతున్నాడన్నారు, మన రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ చూసి, దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు కేంద్రం కూడా ఈ వాలంటరీ వ్యవస్థను చూసి అభినందిస్తున్నారన్నారు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సేవా భావంతో పని చేసిందని ప్రతి రాష్ట్రంలో కూడా ఇలాంటి వాలంటరీ వ్యవస్థను తీసుకురావాలని రాష్ట్రాలు కోరుకుంటూ ఉంటేపక్క రాష్ట్రాల్లో నివసిస్తూ అక్కడే సినిమాలు తీసుకొనే ఈ నాయకుడు అక్కడ జరిగే తప్పులను మాట్లాడడానికి ధైర్యం చేయలేని వాడు నెలకో రెండు నెలలకో ఒకసారి ఎవరో పిలిపిస్తే మన రాష్ట్ర న్నికి వచ్చి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను సేవా బావతో అతి తక్కువ గౌరవ వేతనంతో రాత్రనక పగలనక వానలో తడుస్తూ ఎండలో ఎండుతూ పని చేస్తు పేదప్రజల జీవితాలను సంతోషముతో నింపుతున్న వాలంటరీల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ వాలంటీర్లు అందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.అనంతరంవాలంటీర్లుపవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వాలంటీర్లకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పా లని పాకాల జడ్పిటిసి పద్మజా రెడ్డి డిమాండ్ చేశారు. వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం పాకాల పట్టణంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు సులభతరంగా చేరవేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిందని అన్నారు. ఆంధ్రప్రదే శ్ లోని వాలంటరీ వ్యవస్థ పని తీరును చూసి ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇటువంటి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. అటువంటి వాలంటీర్లను కించపరిచే విధంగా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేయడం సరికాదని , ఆయన వ్యాఖ్యలు మహిళలు సిగ్గుతో తల దించుకునే విధంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు బహిరంగ క్షమాపణలు చెప్పి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల సర్పంచ్ కస్తూరి , చెన్ను గారి పల్లి సర్పంచ్ కళావతమ్మ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని రోడ్లు చినుకుపడితే చిత్తడిగా మారుతున్నాయి. బుధవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో తేలికపాటి వర్షం కురిసింది. దీంతో గూడూరు అండర్ బ్రిడ్జి 2, బాలాజీ నగర్ ప్రాంతాలలో నీరు చేరి వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అలాగే పెద్ద మశీదువీధిలో మురుగునీరు, వర్షపునీరు కలిసి ప్రవహించడంతో రోడ్లపై మురుగు చేరి దుర్గంధభరితంగా మారింది. పాదచారులు రాకపోకలు సాగించడంలో అవస్థలు పడ్డారు.

జనసేన నేత చెంప చెళ్లుమనిపించిన సీఐ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో బుధవారం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయిప్రసాద్ పై 1వ పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టరు అంజూయాదవ్ చేయిచేసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున వందలాది మంది చూస్తుండగా కొట్టే సాయిప్రసాద్ రెండు చెంపలను సీఐ అంజూయాదవ్ పగుల గొట్టారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల గ్రామ, వార్డు సచివాలయ వలంటీరు వ్యవస్థ గురించి విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీ నేతలు, వలంటీర్లు పలుచోట్ల నిరసనలు చేపట్టారు. కొన్నిచోట్ల పవన్ కల్యాణ్ దిష్టి బొమ్మలు కూడా దహనం చేశారు. ఇందుకు ప్రతిగా జనసేన ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ దిష్టిబొమ్మ దహనం చేయాలని నిర్ణయించారు. ఇందులో బాగంగా తిరుపతి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయిప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున పెళ్లిమండపం వద్ద నిరసన కార్యక్రమం చేయడానికి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ అంజూయాదవ్ తన సిబ్బందితో పెళ్లిమండపం వద్దకు చేరుకున్నారు. జసనేన కార్యకర్తలు చేపట్టిన నిరసన కార్యక్రమం అడ్డుకున్నారు. అయితే జనసేన కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారించినా వారు నినాదాలు ఆపలేదు. ఇందుకు ఆగ్రహించిన సీఐ అంజూయాదవ్ అందరూ చూస్తుండగానే జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయిప్రసాద్ రెండు చెంపలు చెళ్లుమనిపించింది. అంతటితో ఊరుకోకుండా మరో కార్యకర్తపై కూడా ఆమె తన ప్రతాపం చూపింది. శాంతియుతంగా నిరసన తెలపడానికి వచ్చిన జనసేన నేతపై సీఐ అంజూయాదవ్ చేయి చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈమె ఇంతకు మునుపు కూడా శ్రీకాళహస్తిలోనే ఓ హెూటల్ నిర్వాహకురాలిపై దురుసుగా ప్రవర్తించడంతో వారు మానవ హక్కుల కమిషనుకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ కేసు నడుస్తోంది. అంతకు మునుపు ఈమె శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండు సమీపంలోని అంబేడ్కర్ కూడలి వద్ద నిరసన తెలుపుతున్న తెలుగుదేశం పార్టీకి చెందిన నేతపై చెయ్యి చేసుకుంది. రేణిగుంటలో పని చేసే సమయంలో అధికార పార్టీకి చెందిన ఓ మహిళా నేత పట్ల అంజూయాదవ్ దురుసుగా ప్రవర్తించి వార్తల్లోకి ఎక్కింది. ఇపుడు మళ్లీ జనసేన నేతపై చెయ్యి చేసుకుని వార్తల్లోకి వచ్చింది. సీఐ అంజూయాదవ్ మళ్లీ ఇలా దురుసుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఈ సీఐ తీరు చర్చనీయాంశంగా మారింది.

న్యాయం చేయండి సారూ...!

-మీడియా ఎదుట బాధితురాలి వేడుకోలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమీప బంధువుల దాడిలో గాయపడి మతిస్థిమితం కోల్పోయిన తన భర్తకు పోలీసులు చట్టపరంగా న్యాయం చేయాలంటూ శ్రీకాళహస్తి మండలం అరవకొత్తూరు గ్రామానికి చెందిన సుభాషిణి మీడియా ఎదుట వేడుకొంది. తన భర్తపై దాడి చేసిన వారిని శిక్షించే వరకు న్యాయ పోరాటం ఆపనని ఆమె స్పష్టం చేసింది. బాధితురాలు సుభాషిణి బుధవారం స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడింది. ఆమె మాటల్లో....అరవకొత్తూరు గ్రామంలో ఉంటున్న తన భర్త మోహన్ రెడ్డికీ, సమీప బంధువులు హేమసుందర్ రెడ్డి కుటుంబానికి గత 16 ఏళ్లుగా ఆస్తి తగాదాలున్నాయని చెప్పారు. ఈ క్రమంలో మే 11 వ తేదీన వీధిలో నడుస్తున్న నా భర్తపై హేమ సుందర్ రెడ్డి, ఆయన కుటుంబం మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని వాపోయారు. ఈ దాడిలో నా భర్త తలకు తీవ్ర గాయమై మతిస్థిమితం లేని వ్యక్తిగా మారాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇరువర్గాలపై చిన్న తాగాదా కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారన్నారు. నాటి నుంచి నేటి వరకు తన భర్తపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. పైగా రాజీ పోవాలంటూ ఉచిత సలహాలు కూడా ఇస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సమగ్రంగా విచారించి న్యాయం చేయాలంటూ సుభాషిణి వేడుకున్నారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా: చక్రాల ఉష

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా అని ఆ పార్టీ తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 153వ రోజైన మంగళవారం నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కొత్తపల్లి వద్ద 2వేల కిలోమీటర్లకు చేరింది. ఈ సందర్భంగా నారా లోకేష్ పైలాన్ ఆవిష్కరించారు. ఈ పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో చక్రాల ఉష పాల్గొన్నారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ... క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకుని రాష్ట్ర భవిష్యత్తును బాగు చేయడానికి నారా లోకేష్ యుగవళం పాదయాత్ర చేపట్టారన్నారు. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఈ స్పందన చూసి జగన్ ప్రభుత్వం యువగళం పాదయాత్రపై అనేక ఆంక్షలు విధించిందన్నారు. పాదయాత్రలో ప్రజలు పాల్గొనకుండా వలంటీరు వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అడ్డుకుంటోందన్నారు. పాదయాత్ర దారిలో నారా లోకేష్ ప్రజలతో స్వేచ్ఛగా మాట్లాడకుండా చేస్తోందన్నారు. కొన్ని చోట్ల వైసీపీ కార్యకర్తలు దాడులకు కూడా ప్రయత్నించారన్నారు. ఇన్ని అడ్డంకులను అధిగమించి నారా లోకేష్ 153 రోజుల్లో 2వేల కిలోమీటర్లు దూరం పాదయాత్ర పూర్తి చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ పాదయాత్ర ఇంతదూరం సాగుతోందంటే ప్రజల అభిమానమే కారణమన్నారు. నారా లోకేష్ పాదయాత్ర ప్రశాంతంగా పూర్తి కావాలని చక్రాల ఉష కోరుకున్నారు. పాదయాత్ర చేసే శక్తిని నారా లోకేష్ కు ప్రసాదించాలని ఆమె శ్రీకాళహస్తీశ్వరస్వామిని ప్రార్థించారు.

శివయ్య హుండీ ఆదాయం రూ.1.32కోట్లు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.1,32,84,088లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 58.5గ్రాముల బంగారం, 434.170కిలోల వెండి, 109 నోట్లు విదేశీ నగదు వచ్చింది. ఈ ఆదాయం గత నెల 21వ తేదీ నుంచి 21 రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు హేయమైన చర్య

చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు నయీమ్

విశాలాంధ్ర - గూడూరు : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని జన సేన నాయకులు, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ నయీమ్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని ఆర్అండ్ బీ అతిథిగృహం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో అవినీతిలో తప్ప మరెందులోనూ అభివృద్ధి కనిపించడంలేదన్నారు. రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు మిస్సయ్యారని, రికవరీ తర్వాత మిగిలిన. మహిళలు ఏమయ్యారని పవన్ కల్యాణ్ ప్రశ్నించారన్నారు. అలాగే 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ను ఏర్పాటు చేసి డేటా మొత్తం సేకరిస్తున్నారని, సేకరించిన డేటాను ఎక్కడ నిక్షిప్తం చేస్తున్నారని ప్రశ్నించినందకు వాలంటీర్లతో ధర్నా చేయించడం, దిష్టిబొమ్మను దహనం చేయించడం వంటి చిల్లర రాజకీయాలను మానుకోవాలన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హడావిడిగా సమావేశాలు ఏర్పాటు చేయడం గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు ఎగరేసిన చందంగా ఉందన్నారు. వాలంటీర్లు సీఎం జగన్మోహన్ రెడ్డితో చీదితే ఊడిపోయే ఉద్యోగాలను ప్రభుత్వ ఉద్యోగాలుగా క్రమబద్ధీకరించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ అవినీతి, అరాచకాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీకి చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు నయీమ్, సునీల్, సూర్య, కుమార్, శేషు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఎస్ఆర్ లో ఘనంగా పేపర్ బ్యాగ్ డే

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు 2వ పట్టణ పరిధిలోని విఎస్ఆర్ పాఠశాలలో పేపర్ బ్యాగ్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ బాలకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులలో పేపర్ బ్యాగ్ గురించి అవగాహన కల్పి ంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ బ్యాగ్ వాడకం వలన కలిగే నష్టాలను వాటి వలన జంతు జాలంకి గలిగే ఇబ్బందులతో పాటు, పేపర్ బ్యాగ్ వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్కూల్‌కరస్పాండెంట్ అన్నపూర్ణ,ప్రిన్సిపల్‌శాంతకుమార్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

గూడూరులో పవన్ దిష్టిబొమ్మ దహనం

విశాలాంధ్ర - గూడూరు : కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలు అందించిన వాలంటీర్లపై సినీ హీరో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ గూడూరు పట్టణంలో బుధవారం వాలంటీర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వాలంటీర్ రోజా మాట్లాడుతూ వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, కరోనా విపత్కర పరిస్థితిలో పవన్ కళ్యాణ్ ఎక్కడున్నాడో చెప్పాలన్నారు. కానీ ఆ సమయంలో కూడా ప్రజలకు సేవలు అందించామని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఆయేషా, కాటమ్మ, సూర్య, శ్రీనాథ్, సురేంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-కోట: పేద ప్రజలకు సేవ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని గూడూరు శాసనసభ్యుడు వెలగపల్లి వరప్రసాదరావు పేర్కొన్నారు మండల పరిధిలోని తిన్నెలపూడి,ఊనుగుంటపాలెం గ్రామాలలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలందరికీ 11 రకాల ధ్రువ పత్రాలు ఉచితంగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందని దీని ద్వారా సమయం,డబ్బు ఆదా అవుతాయన్నారు.ప్రజల సేవకై పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదరించాలని పేర్కొన్నారు.అనంతరం అర్జీదారులకు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో భవాని, డిఎల్పిఓ వెంకటరమణ,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండు ప్రాంతాల్లో 17 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం

- ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర - తిరుపతి : రెండు వేర్వేరు ప్రాంతాల్లో 17ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు టీమ్ లు నెల్లూరు జిల్లా రాపూరు, రాజంపేట జిల్లా రోళ్ల మడుగు వద్ద మంగళవారం దాడులు చేశారు. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ తిరుపతి నుంచి రాపూరు చేరుకుని, గోనుపల్లి సెక్షన్ లో కూంబింగ్ చేపట్టగా, కోటూరుపల్లి చెరువు గట్టు వద్ద కారు కనిపించింది. అందులోకి 3ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తుండగా వారిని పట్టుకున్నారు. వారిని తమిళనాడులోని కల్లకురిచ్చి జిల్లా పల్లిమలైకు చెందిన కలియమూర్తి (35), అళగురాజా (35), పొన్నుస్వామి (36)లుగా గుర్తించి తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తీసుకుని వచ్చారు. వారి నుంచి కారు, ఇతర వంట సామగ్రిలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ మురళి టీమ్ రాజంపేట జిల్లా సానిపాయ నుంచి కూంబింగ్ చేపట్టగా, రోళ్లమడుగు వద్ద ఎర్రచదంనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, దుంగలను పడేసి పారిపోయారు. ఆ ప్రాంతంలో 14ఎర్రచందనం దుంగలు లభించాయి. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. డీఎస్పీ మురళీధర మాట్లాడుతూ మొత్తం రూ. 10లక్షల విలువ కలిగి ఉంటాయని తెలిపారు. ఈ కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ సీఐ జీ.శ్రీనివాసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

15న ఇంజనీరింగ్ టెక్నీషియన్లకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - చిత్తూరు : డిఆర్‌డిఏ మరియు సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) సంయుక్త అధ్వర్యంలో ఏర్పేడులోని "రాక్ మెన్" ఇండస్ట్రీ నందు ఇంజనీరింగ్ టెక్నిషియన్స్ ఖాళీల కొరకు ఏదైనా బీటెక్ డిప్లొమా (సివిల్ ఇంజినీర్ తప్ప) పూర్తి చేసిన పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు చిత్తూరు డి.ఆర్.డి.ఎ పథక సంచాలకులు డి.ఎం.కే. తులసి తెలిపారు. అభ్యర్థుల ఎంపిక వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూల ద్వారా ఉంటుందని. ఎంపిక అయిన వారికి నెలకు రూ. 18000/- వేతనం ఉంటుందని ఆమె తెలిపారు. ఒక సంవత్సరం సర్వీసు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు అసిస్టెంట్ ఇంజినీర్ గా ప్రమోట్ చేయబడుతారు. ఫ్రెషర్ మరియు సి.ఎన్.సి. ఆపరేటింగ్, డై కాస్టింగ్ రంగాలలో సుమారు నాలుగు సంవత్సరం అనుభవం వున్న వాళ్ళు ఈ ఉద్యోగాలకు అర్హులు అని తెలిపారు. అభ్యర్థులు ఫోను ద్వారా మొదటగా తమ పేరు వివరాలు నమోదు చేసుకోవాలి. రిజిష్టర్ చేసుకున్న అభ్యర్థులకు శనివారం 15-నాడు. తిరుపతి టి.టి.డి.సి. నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఈ నంబర్లకు 9160912690/9963561755. సంప్రదించాలని తెలిపారు.

పేదవాళ్లకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం కోసమే జగనన్న సురక్ష

పికేఎం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు : పేదవాళ్లకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొని రావడం జరిగిందని పీకేయం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ పేర్కొన్నారు .బుధవారం రోజున ఎంపీపీ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఆరడిగుంట పంచాయతీ పరిధిలో ఎంపీడీవో నారాయణ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పికేఎం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం దివీకరణ పత్రాలు అందించడం మే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మా ప్రభుత్వం తీసుకుని రావడం జరిగిందన్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న నిరాసితులంతా తమ సమస్యల పట్ల ధ్రువీకరణ పత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పొందగలరని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందించడం జరిగిందని తద్వారా గ్రామాల జీవన వృద్ధి మెరుగుపడడం జరిగిందన్నారు. మా ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాల అంతా మౌలికంగా అభివృద్ధి చెందడం జరిగిందని తెలియజేశారు. మండలంలో ప్రజలకు ఏ అవసరం ఉన్న తీర్చడానికి ఎప్పటికప్పుడు నిధులను రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సమకూర్చడం జరుగుతుందన్నారు. అడివి మరి మన సమస్యలు పరిష్కరించే రాష్ట్ర మంత్రి రాజంపేట ఎంపీ కు రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలంతా అండగా నిలబడాలని కోరారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీకళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

విశాలాంధ్ర - కార్వేటినగరం :ప్రభుత్వ డిగ్రీకళాశాలను నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) బృందం సందర్శించారు. రెండు రోజులు పాటు కళాశాలలో తనిఖీలో భాగంగా రాయపూర్ లోని రవిశంకర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శివపుత్ర పరగుండి, బీవండి బీఎస్ఎన్ కళాశాల ప్రొఫెసర్ అశోక్ దామోదర్ వేఘా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పలు విభాగాలను సందర్శించారు. అనంతరం కళాశాలలో అమలవుతున్న విద్యా విషయాలపై కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థుల వారి తల్లితండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం కూడా వారి తనిఖీలు కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ విజయులురెడ్డి తెలిపారు. ఈ క్రమంలో భాగంగా కార్యాలయంలో ఆటోమేషన్ సిస్టం ద్వారా టీసీ ఇవ్వడం, స్మార్టు బోర్డు బోధనలు, అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాలపై పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు న్యాక్ బృందంతో పాటు కడవ అర్జెడీ బాబు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బాలాజీ ఎంపీపీ లతబాలాజీ , మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ, మండల కోఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకరరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం:ఎంపిపి

-రూ.24 లక్షలతో పాఠశాల భవనం నిర్మాణం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. బుధవారం ఒంటిలవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మన బడి నాడు - నేడు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని కోట్లు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న పాపాన పోలేదని. జగనన్న వచ్చాకా ప్రతి పాఠశాల అన్ని మౌళిక వసతులతో తులతూగుతున్నాయని అన్నారు. పేదల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పలు పథకాలను అందిస్తున్న ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం భూమి పూజ నిర్వహించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఎం విజయకుమార్. ఎంపీపీ లతబాలాజీ దంపతులను పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలారాణి, ఎంపిటిసి విమల, ఏఈనాగభూషణం, విజయకుమార్పులువురు పాల్గొన్నారు.

తలనీలాల వేలం పాట ద్వారా రూ.1.80 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర - కార్వేటినగరం: స్కంధపుష్కరిణీ సమీపంలో కుమార గిరిపై వెలసి ఉన్న వల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి ఆడికృత్తిక ఉత్సవాలను పురస్కరిం చుకుని బుధవారం. నిర్వహించిన తలనీలాల బహిరంగ వేలం పాట ద్వారా ఆలయానికి రూ. 1లక్ష 80 వేలు ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సుమన ప్రియ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడికృత్తిక వేడుకల సందర్భంగా భక్తులు సమర్పించే తలనీలాలకు పుష్కరణీ ఆవరణంలో ఆలయ అధ్యక్షుడు కే.కేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలంలో తమిళనాడుకు రాష్ట్రం గుడియాత్తంకు చెందిన శ్రీయోగానందనాయుడు రూ. 1లక్ష. 80 వేల వంద రూపాయలకు వేలాన్ని దక్కించుకున్నట్లు పేర్కొన్నా గతం సంవత్సరం రూ. 1.70 లక్షలు వచ్చాయని ఈ ఏడాది పది వేలు అదనంగా వచ్చిందన్నారు. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వెచ్చించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎం. కృష్ణనాయక్, పాలక మండలి. పయణిరెడ్డి, మంజుల, ఆయమ్మ, రేవతి, కుమారాచ్చాం. హరికుమార్ సభ్యులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ లపై జరిగే దాడులను ఖండించాలి

విశాలాంధ్ర -చిత్తూరు: దేశవ్యాప్తంగా క్రిస్టియన్ల పై జరుగుతున్న దాడులను ఖండించాలని చిత్తూరులో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో పలువురు పాస్టర్లు పిలుపునిచ్చారు. చిత్తూరు లుక్ చర్చిలో సిఆర్పిఎఫ్ సిఆర్పిఎఫ్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ దేశంలో క్రిస్టియన్ల మీద దాడులు పెరిగిపోయాయని. వీటిని నియంత్రించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. మణిపూర్ లో జరిగిన పాస్టర్ల దాడిని ఖండిస్తూ అందరూ క్రిస్టియన్స్ ఏకమై పోరాడాలని సిఆర్పిఎఫ్ ఫౌండర్ పాల్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాబర్ట్ ధనరాజ్, ఫ్రడ్రక్ డాల్విన్ కృష్ణ దాస్, శామ్యూల్ బాబు. జీవరత్నం, జ్ఞాన జియోన్. పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం :ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్రం లోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించేలా కృషిచేస్తామని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. బుధవారం తగ్గువారి పల్లి సచివాలయం పరిధిలో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వము చేపట్టనన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కు దక్కిందన్నారు. దుష్ప్రచారాలు విని అమాయకులు మోసపోరాదన్నారు. ఈసందర్భంగా పలువురు తమకు ఇంటి స్థలం, పక్కాయిల్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ,ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్ వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి ,ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ,తహసిల్దార్ బెన్ను రాజ్, ఎంపీటీసీలు షబీనా చాన్ భాష, హేమచంద్ర , సర్పంచ్ వాణి ప్రియ, ప్రసన్నకుమార్, కోఆప్షన్ సభ్యులు అన్ను, నాయకులు దొరస్వామి, షాకీర్, ఖాదర్, హిద్దు, ముబారక్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహాలు వేగవంతం చేయాలి: హౌసింగ్ డిఈ

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని గడ్డం వారి పల్లి రోడ్డు లోపల గల వైయస్సార్ కాలనీ గృహాలను బుధవారం సందర్శించారు ఈ కార్యక్రమంలోమండలంలో విస్తృతంగా అప్రయటించి జగనన్న గృహాలను సందర్శించి అత్యంత వేగవంతం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు ఇప్పటికే జిల్లాలో మొదటి స్థానంలో చౌడేపల్లి మండలంలో వేగవంతంగా పనులు జరుగుతున్నాయని అధికారులు కూడా సమావేశాల్లో చెప్తున్నారు చౌడేపల్లి హౌసింగ్ ఏఈ మనీ తన సిబ్బందితో టీం ఈ కార్యక్రమంలో వర్క్ చేస్తున్నారని అన్నారు వైఎస్ఆర్ కాలనీలో 91 ఏళ్లు మంజూరు అయ్యాయని ఇప్పటికి 26 పూర్తి అయ్యాయని మిగతా ఇల్లు కూడా పనులు చేస్తున్నారని గడువు లోపల పూర్తి చేసుకుంటారని తెలిపారు.

వినాయక స్వామికి బంగారు విభూది పట్టి విరాళం

విశాలాంధ్ర - ఐరాల : కృష్ణాజిల్లా గుడివాడ వాస్తవ్యులు కె.వెంకటేశ్వర స్వామి కుటుంబ సభ్యులు స్వయంభు వరసిద్ధి వినాయక స్వామికి సుమారు 4,50,000 రూపాయలు విలువ చేసే బంగారు విభూది పట్టిని ఆలయ ఈవో వెంకటేశు దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. క్రమంలో ఆలయ ఏఈవో ఎస్ వి కృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకో

విశాలాంధ్ర - కార్వేటినగరం :పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకోవాలని వాలంటీర్లు హెచ్చరించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం నుండి గాంధ్ల మిట్ట కుడలి వరకు ప్లకార్డులతో ర్యాలీ చేశారు.అనంతరం పవన్ కళ్యాణ్ డౌన్డౌన్, ప్యాకేజి స్టార్ డౌన్ డౌన్, దత్త పుత్రుడు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతున్న రాజకీయ కుట్రను వాలంటీర్లపై రుద్దడం సమంజసం కాదని హెచ్చరించారు. వలంటీర్ల వ్యవస్థ పై ఎలాంటి అనుచిత వాక్యాలు చేస్తే రాష్ట్రంలో తిరగబోనివ్వమని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ వెంటనే వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మండల స్థాయి వాళ్ల వలంటీర్లు పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం

విశాలాంధ్ర - ఐరాల : హైదరాబాద్ మణికొండ వాస్తవ్యులు శ్రీరామమూర్తి సభ్యులు వినాయక స్వామి దేవస్థానం నందు గల గో సంరక్షణ ట్రస్ట్ కి 1,50,696 రూపాయలు ఈ రూపంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్ దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

క్రీడా పరికరాలు వితరణ

విశాలాంధ్ర-పలమనేరు :పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో12-7-2023 వ తేదీన పలమనేరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం క్రీడా పరికరాలనుపి పి ఎస్ సభ్యులు అందజేశారు. మంగళవారం పాఠశాల నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్లై మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యం పెంచుకొని ఆరోగ్యంగా శారీరకంగా దృఢంగా ఉండాలని ఆకాంక్షిం చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడ పరికరాలు అందజేసిన పలమనేరు పరిరక్షణ సమితికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు, పీపీఎస్ కార్యదర్శి నరసింహులు, శ్రీపురం సీతారామయ్య, విజయ్ కుమార్, వెంకట్, నారాయణ, సాంబయ్య, రెడ్డప్ప, రమణ, సన్నీ రాజు, నిసార్ ,సేఘురాఘవయ్య, నరేంద్ర, దొరస్వామి, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, పోన్ముడి, శేఖర్,శ్యామరాజు,వీరభద్రగౌడ్,రామచంద్ర,జ్ఞానఆల్వార్ పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పలమనేరు:నియోజకవర్గ పరిధిలో ఉన్న గంగవరం మండలంలోని కల్లుపల్లి కణం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గజేంద్ర ఆధ్వర్యంలో సత్తమ్మ బళ్లారి డ్రమ్స్ శ్రీ వెంకటేశ్వర చెక్క భజనలు నందు అంగ రంగ వైభవంగా గ్రామంలో వెలిసిన కణం గంగమ్మ మరియు నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం తీర్థ ప్రసాదాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకార్యకర్త కే చిన్న, శ్రీనివాసులు, మణి,వినోద్,కుమార్, బాలాజీ, రవికుమార్, విజయ్,కుమార్, చెంగల్,శంకర, బాలకృష్ణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌కు చిత్రపటానికి జన సైనికుల పాలాభిషేకం

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని ముడెప్ప సర్కిల్ నందు చిత్తూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్న రాయల్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న రాయల్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మా నాయకుడిని ఎదుర్కోలేక మా నాయకుడు మాట్లాడిన మాటలను వక్రీకరించి అసత్య ప్రచారాలను చేస్తూ రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లను బెదిరించి రెచ్చగొట్టి రాష్ట్ర వ్యాప్తంగా మా పార్టీకి వ్యతిరేకంగా రాస్తారోకులు చేయించడం జరుగుతున్నది అన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మా నాయకుడు స్పందించి రైతులకు ఆర్థిక సాయం అందించడం జరిగిందని అంతేగాక ఎప్పటికప్పుడు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడం వలన మా పార్టీపై నాయకుడిపై వైయస్సార్ పార్టీ కక్ష కట్టడం జరిగిందన్నారు ఆనా నీ మాటలను అన్నట్లు ప్రచారం చేస్తున్న వైసీపీ శ్రేణులకు రాబోయే రోజుల్లో ప్రజ లే బుద్ధి చెప్తారు అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసులు ప్రోగ్రాం కమిటీ సభ్యులు చైతన్య రాయల్ నాయకులు పాములూరి హరినాయక్ సుబ్బు తిరుమలేష్ వినోద్ అటి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

మూడు పెళ్లిళ్లు వాలంటరీల డాటా ద్వారానే చేసుకున్నారా

ఆగ్రహించిన వాలంటరీలు...

పవన్ కాస్త పవన్ గాడయ్యాడంటూ దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర - వి.కోట : జన సేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటరీల పై చేసిన ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని వాలంటరీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటరీలను బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో కుప్పం పలమనేరు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పవన్ కళ్యాణ్ చేసుకున్న మూడు పెళ్లిళ్లు ఆయన ఆరోపిస్తున్న వాలంటరీల డాటా సేకరించే చేసుకున్నారా.అంటూ ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి భోజనాలు, మందులు,పంపిణీ చేసిన రోజులను దేశం మొత్తం గర్వించిన విషయం పవన్ కళ్యాణ్ కు తెలియదా..అని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు సైతం వాలంటరీలకు జీతాలిచ్చి మరీ తలుపులు కొట్టిస్తున్నారనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. అలాంటి వ్యక్తి ఇచ్చిన ప్యాకేజీలను తీసుకొని చెప్పులు చూపించిన నాడే నువ్వు ప్రజల దృష్టిలో పలుచబడ్డావని పేర్కొన్నారు. వాలంటరీలను తక్కువ చేసి మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనంగా పేర్కొన్నారు. వాలంటరీలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి ఇంటికి వెళతామని ఏ పథకానికి ఎవరు అర్హులో వారు వికలాంగులో.. వితంతువు లో.. విద్యార్థులో... రైతులో అనే దానికి సంబంధించిన ప్రతి ఒక్కరి దరఖాస్తులు స్వీకరించి తద్వారా డాటా ను దరఖాస్తు ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హతను బట్టి వారికి పథకాలు అందజేస్తామని ఇది మేము కేవలం జీతాల కోసం కాకుండా సామాజిక సేవగా భావించి కర్తవ్యంగా చేస్తున్న మంచిపని అన్నారు. వాలంటరీలను జీతాలిచ్చి ఇళ్లల్లోకి పంపుతున్నారు. వారి ద్వారా అక్రమకార్యక్రమాలు చేయిస్తున్నారంటూ మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఏ వాలంటరీలు నువు చెప్పిన తప్పుడు పనిచేశారు సాక్ష్యాలతో నిరూపించాలన్నారు. లేకుంటే ఇలాంటి నీతి మాలిన మాటలు వెనక్కు తీసుకోవాలన్నారు. ఇంకోసారి వాలంటరీల పై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే మర్యాదదక్కదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పవన్ కళ్యాణ్ వాలంటరీలకు బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకు నిరసన తెలియజేస్తూ వుంటామన్నారు. కార్యక్రమంలో మండలంలోని 500 మంది వాలంటరీలు, ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపి తమీం ఖాన్, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్య దర్శి పి. ఎస్. నాగరాజు, మండల సచివాలయాల కన్వీనర్ కిషోర్, కుంభార్లపల్లి సర్పంచ్ సుభాష్, ఎంపీటీసీ మురుగేష్, వి.కోట పంచాయతీవార్డు సభ్యుడు కుమార్‌రాజు, ఎన్‌విజిటీం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - ఐరాల : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ వాలంటీర్ వ్యవస్థను మరియు వాలంటీర్లను అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెంటనే వాలంటీర్స్ అందరికీ బహిరంగ క్షమాపణ తెలియజేయాలని ఐరాల మండల వాలంటీర్స్ డిమాండ్ చేశారు. ఐరాల మండల కేంద్రంలో వాలంటీర్స్ అందరూ బుధవారం రోజు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క నిరసన కార్యక్రమం ఐరాల మండల ఎంపీడీవో కార్యాలయం నుంచి ఐరాల మండల కేంద్రం నందు ఉన్న జెండా మన వరకు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. మానవహారం నిర్వహించి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ డౌన్ డౌన్ పవన్ కళ్యాణ్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐరాల మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేసి , వెంటనే రాష్ట్రంలో ఉన్న గ్రామవాలంటీర్స్ అందరికీ పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ తెలియజేయాలని నిరసన వ్యక్తం చేశారు. తర్వాత వాలంటీర్స్ అందరూ కలిసి ఐరాల పోలీస్ స్టేషన్ నందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐరాల మండలంలోని గ్రామ వాలంటీర్స్ అందరూ పాల్గొన్నారు.

ఘనంగా గంగమాంబ జాతర

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన రామకుప్పంలో నెలకొని ఉన్న గంగమాంబ అమ్మ వారి జాతరలో భాగంగా మంగళవారం అమ్మవారి శిరస్సు ను రంగు రంగుల పుష్పాలతో అంగరంగ వైభవంగా అలంకరించి వేద పండితులతో మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం పురవీధుల గూండా ఊరేగించి ఆలయ నిర్వాహకులు భక్తులకు దర్శన భాగ్యం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ ఆవరణలో అగ్ని గుండం ఏర్పాటు చేసిన నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కంటివెలుగు ద్వారా విద్యార్థులకు కళ్లజోళ్లు: ఎంపీపీ

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్ర జగన్మోహన్ రెడ్డి విద్యకు ఎంత విలువ ఇస్తారో విద్యార్థులకు కావాల్సిన వసతులపైనా అవసరాలపైనా అదే రీతిలో స్పందిస్తారని ఎంపీపీ యువరాజ్ అన్నారు. అమ్మవడి నుంచి పుస్తకాల వరకు భోజనాలు నుండి దుస్తులు కాలి బూట్లు వరకు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల ఆరోగ్యం పైనా దృష్టి పెట్టారు. ఈ క్రమంలో ప్రతి పాఠశాలలోనూ కంటి వెలుగు పథకం కింద విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు అందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే బుధవారం చింతమాకులపల్లి పంచాయతీ పసలమంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఆరు మందికి ఎంపిపి చేతుల మీదుగా కళ్లజోళ్లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రప్ప, ఉప సర్పంచ్ రమణప్ప, పాఠశాల విద్యా కమిటీ ఛేర్మెన్ చిరుపా తదితరులు పాల్గొన్నారు.

నేడు ద్విచక్రవాహనాలు వేలం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాల్లో అక్రమంగా సారా తరలిస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడిన ద్విచక్రవాహనాలను గురువారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజు తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ ఎస్ఈబీ అనంతరపురం వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్ఈబీ చిత్తూరు వారి ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ కార్వేనగరం పరిధిలో నాటుసారా తరలిస్తూ పట్టుబడిన వాహనాలను గురువారం ఉదయం 10.30 గంటలకు వేలం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు కార్యాలయంలో ముందస్తు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన వచ్చని పేర్కొన్నారు.

ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పలమనేరు :పలమనేరు ప్రకృతి కన్వీనర్ మళ్ళిచెట్ల దేవేంద్ర గంగవరం ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సపోటా, జామ, ఉసిరి ,నేరేడు మొక్కలను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అదేవిధంగా ఖాళీ ప్రదేశాలలో ప్రతి విద్యార్థి మొక్కలు నాటి వాటికి నీరు పోసి వాటిని సంరక్షించాలని తెలిపారు.

కల్లూరు సిఐ గా శ్రీనివాసులు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- కల్లూరు సిఐగా కే శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిఐ గా ఆశీర్వాదం వీకోట సిఐగా బదిలీ అయ్యారు. బదిలీ కావడంతో అనంతపురం మూడవ టౌన్ సిఐ గా ఉన్న శ్రీనివాసులను కల్లూరు సిఐ గా నియమించారు. కల్లూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. నూతన సిఐ కి కల్లూరు ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

రేపు ఎస్సిఎస్టీ మానిటరింగ్ సమావేశం: తహశీల్దార్

విశాలాంధ్ర - వి. కోట : ఈ నెల పద్నాలుగవ తేది శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు మండల ఎస్సి ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించనున్నట్లు మండల తహశీల్దారు చిట్టిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల పరిషత్ అధ్యక్షుల వారి అధ్యక్షతన నిర్వహించేకార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు

ఐటీఐ రెండో విడత ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకొండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో వివిధ ట్రేడ్లలో ఉన్న ఖాళీలకు రెండవ విడత ప్రవేశమునకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో వివిధ ట్రేడ్లలో మిగిలి పోయిన సీట్లను భర్తీ చేసేందుకు రెండవ విడత ధరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని ఆశక్తి కలిగిన అభ్యర్థులు 12 నుంచి ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోపు తమ విద్యార్హత సర్టిఫికేట్లతోపాటు ఆధార్, కుల ధృవీకరణ పత్రాలు, అభ్యర్థి పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ధరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. మహిళలకు కంప్యూటర్, టైలరింగ్ నందు రపత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఆగష్టు 3వ తేదీ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ నందు జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కాగలరని పేర్కొన్నారు.

పేద విద్యార్థుల చదువుకు సాయంగా ఉంటా

-కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: పేద విద్యార్థుల చదువుకు అన్ని వేళలా సాయంగా ఉంటానని ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి భరోసా ఇచ్చారు. తొట్టంబేడు మండలం ఇలగనూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు బుధ వారం కాపీ రైట్ పుస్తకాలు, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, పెన్నులు, మిఠాయిలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యా ర్థులు బాగా చదువుకుంటే వారికి మంచి భవి ష్యత్తు ఉంటుందన్నారు. బాల్యం నుంచి ఉన్నతా శయంతో ముందుకు వెళ్లాలని ఆయన కోరుకు న్నారు. తాను ప్రతి యేటా పేద విద్యార్థులకు తనవంతు సాయం చేస్తున్నా నని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగి సా మని భరత్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులురమేష్,సుజాత,పాత్రికే యులు బాలు, నితీష్, గ్రామస్తులు వెంకటాద్రి, నరసిం హులు, ముని కిషోర్, రాంబాబు, నవీన్, కుమార్, ఎల్లయ్య, గురుస్వామి, వెం కటా చలం,మోహన్,వెంకటేష్,బత్తయ్య,రవి,సుబ్రహ్మణ్యం,సురేష్,గోపాలయ్య,చంద్ర,రమణ,రమణ,వెంకటేష్,ధన,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ దిష్టి బొమ్మ దహనం

విశాలాంధ్ర-తొట్టంబేడు: జనసేన ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావణాసురని వేషంలో ఉన్న దిష్టిబొమ్మను దహనం చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ గ్రామ, వార్డుసచివాలయ వలంటీరు వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వలంటీర్లు ముసుగులో వైసీపీ వారు పలుచోట్ల ఆయన దిష్టి బొమ్మ దహనం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను ఖండిస్తూ శ్రీకాళహస్తిలో జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోట ఆధ్వర్యంలో జగన్ దిష్టి బొమ్మ దహనం చేశారు. వాస్తవానికి శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున పెళ్లిమం డపం వద్ద ఈ నిరసన చేయాలని వినుత కోట భావించారు. అయితే పోలీసులు అనుమతి ఇవ్వకుండా ఆమెను గృహ నిర్బంధం చేశారు. దీంతో ఆమె తన ఇంటి వద్దనే రావణా సురుని వేషంలో ఉన్న జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ... శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి జన్మదిన వేడుక లకు అనుమతి ఇచ్చిన పోలీసులు... తాము శాంతియుతంగా నిరసన తెలియచేయడానికి అనుమతి నిరాకరించడం బాధాకరమన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు వలంటీర్ల ముసుగులో నిరసనలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఇది గమనించాలని వినుత కోరారు. కాగా శ్రీకాళహస్తి పట్టణం పెళ్లిమం డపం వద్ద నిరసన తెలియచేయడానికి వచ్చిన జనసేన నేత కొట్టేసా యితో పాటు మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, జనసేన నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటనను వినుతతో పాటు జనసేన నేతలు ఖండించారు.

అయ్యా..! ప్రజల గోడు వినండి

వంతెన కూలితే కష్టాలే

విశాలాంధ్ర-తొట్టంబేడు : వంతెన కూలితే తమకు కష్టాలు తప్పవని... ప్రజలు గోడు పట్టించుకోండని పూడి గ్రామ ప్రాంత ప్రజలు వేడుకుంటు న్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా తమ మొర ఆలకించడం లేదని వారు వాపోతున్నారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం విరూపాక్షపురం సమీపంలో స్వర్ణముఖినది నుంచి ఇసుక పెద్ద ఎత్తున తరలి స్తున్నారు. ఇక్కడ ఇసుక రీచ్ కు అనుమతి ఇచ్చామని అధికారులు అంటున్నారు. రీచ్ నిర్వాహకులు నిబంధనలు పాటించడం లేదని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. నిబంధనలు మాట పక్కన పెడితే... ఈ రీచ్ నుంచి ఇసుకను పెన్నలపాడు, పూడి గ్రామాల మీదుగా భారీ వాహనాలతో తరలిస్తున్నారు. ఈ ఇసుక తరలించే మార్గంలో శ్రీకాళ హస్తి - పూడి మధ్య చెంబేడు కాలువపై ఎపుడో నిర్మించిన వంతెన చాలా ప్రమాదకర స్థితికి చేరుకుంది. వంతెనపై రంధ్రాలు కూడా ఏర్ప డ్డాయి. ఈ వంతెన ఎపుడు కూలుతుందో తెలియని పరిస్థితి. ఇసుక తరలించే వాహనాల వలన తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతు న్నా యి. ఈ కారణంగా ఈ మార్గంలో ఇసుక తరలించ వద్దని ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు. ఇటీవల స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేశారు. ఈ ఆందోళనకు రాజకీయ పార్టీల నేతలు కూడా మద్దతు ప్రకటించారు. అయినా అధికారులు ఇంతవరకు ఎలాంటిచర్యలు తీసుకోలేదు. ఇపుడు ఇసుక తరలించే వారు అధికారుల అనుమతి లేకుండానే వంతెన పైపులు ఏర్పాటు చేసి రహదారిపై మట్టి పోశారు. ఇదే మార్గంలో భారీ వాహనాలతో ఇసుక తీసుకెళుతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి పూడి-పెన్నలపాడు మార్గం నుంచి ఇసుక తరలించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

108లో ప్రసవించిన మహిళ



విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని కయ్యూరు పంచాయతీ వేణుగోపాలపురం గిరిజన కాలనీకి చెందిన కె వనితకి పురుటి నొప్పులు రావడం తో 108 కి సమాచారం అందించారు. 108 లో హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలో కయ్యూరు సమీపంలో పురుటి నొప్పులు ఎక్కువ కావడం తో 108 సిబ్బంది అంబులెన్సు లోనే ప్రసవం చేసి తల్లి, బిడ్డ ను క్షేమంగా గూడూరు ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. ప్రసవం చేసిన వారిలో 108 టెక్నీషియన్ టి గోవింద్, డ్రైవర్ వై సి ప్రసాద్, ఆశవర్కర్ కృష్ణమ్మ తదితరులు ఉన్నారు.

జీతాలు వెంటనే అకౌంట్‌లో జమచేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారిరాధాకృష్ణ

ఎంపీడీవో హామీతో ధర్నా విరమించిన పంచాయతీ కార్మికులు

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంటపంచాయతీ కార్మికులు బుధ వారం ఉదయం విధుల్లోకి వెళ్లకుండా పంచాయతీ కార్యాలయం వద్ద మెరుపు ధర్నాకు దిగడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ హాజరయ్యారు ,ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ,ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ మూడు నెలలుగా పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా అధికారులు అనేక హామీలు ఇచ్చారు తప్ప హామీలు అమలు చేయడం లేదని ,విదిలేని పరిస్థితుల్లో పంచాయతీ కార్మికులు జీతాలు వెంటనే ఇవ్వాలి అని. అలాగే 18 నెలల కాలంగా పంచాయతీ కార్మికుల వద్ద నుండి వసూలు చేసిన పీఎఫ్ డబ్బులు అకౌంట్‌లో జమ చేయకుండా దుర్వినియోగం జరిగిందని ,మా పిఎఫ్ డబ్బులు వెంటనే అకౌంట్లో జమ చేయాలని అలాగే ఇతర పంచాయతీల్లో పంచాయతీ కార్మికులకు జీతాలు పెంపు చేయడం జరిగిందని, రేణిగుంట పంచాయతీలో మాత్రం జీతాలు పెంచలేదని మాకు కూడా వెంటనే జీతాలు పెంచాలని రేణిగుంట పంచాయతీ కార్మికులు అనేక దఫాలుగా అధికారులకు ,మరియు స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించుకున్న ఫలితం లేని కారణంగానే ఈరోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి వెంటనే పంచాయతీ కార్మి కులకు జీతాలు ఇవ్వాలి అని ఆయన డి మాండ్ చేశారు. ఆతర్వాత ఈఓపిఆర్‌డి అలాగే రేణిగుంట పంచా యతీ సర్పంచ్ వార్డు సభ్యులు అందరూ చర్చించిన మీదట రేణిగుంట ఎంపీడీవో హామీ మేరకు ఈనెల 15వ తేదీ లోపు పంచాయతీ కార్మి కులందరికి జీతాలు చెల్లిస్తామని, సోమవారంలోపు కార్మికుల వద్ద నుండి వసూలు చేసిన పిఎఫ్ డబ్బులు దీనిపై సమగ్ర విచారణ జరిపి వారి అకౌంట్లో పిఎఫ్ డబ్బులు జమ చేస్తామని, జీతాల పెంపు విషయం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళతామని హామీ ఇవ్వ డంతో పంచా యతీ కార్మికులు ధర్నాని విరమించి పనుల్లోకి వెళ్లడం జరిగిందని ఈ సందర్భంగా మాట్లాడిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ఈ హామీ నైనా అమలు చేయండి మీ మీద ఉన్న నమ్మకం కొద్ది ఈ ధర్నా కార్యక్ర మాన్ని విరమిస్తున్నామని అధికా రులు దృష్టికి తీసుకు వెళ్లారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మోహన్‌రెడ్డిగ్రామపంచాయతీవర్కర్స్‌యూనియన్(ఏఐటీయూసీ)- కృష్ణవేణి ఈధర్నా కార్యక్రమానికి అధ్యక్షుతన జరిగింది.

టిడిపి ఇంటి ఇంటి ప్రచారానికి శ్రీకారం

హోరెత్తిన డప్పులు, బాణాసంచా మోత

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఇంటి ఇంటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బుధవారం చంద్రగిరి నాగాలమ్మ, సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పాతపేటలో కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. పులివర్తి నాని గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పల్లి లేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాష, వీరంగారి రమేష్ రెడ్డి,నాయకులు లంకెళ్ళ లలిత, సక్కూరి ధనుంజయ రెడ్డి, దుబాసి రామ్మూర్తి, నాయుడమ్మ, పాదిరి చంద్రశేఖర్ రెడ్డి, రామారావు,హేమచంద్ర, ఎల్లప్పరెడ్డి, మస్తాన్, గులవయ్యమహిళలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పసలమంథ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమం"

విశాలాంధ్ర-తిరుపతి: నేడు చింతమాకులపల్లి పంచాయతీ పసలమంథ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య నిపుణులు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఎంపీపీ కె .యువ రాజ్ విచ్చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసల మంథ నందు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి. అందరూ విద్యా ర్థులకు పరీక్షలు చేసి అందులో తక్కువ చూపు గల విద్యార్థులకు కంటి వెలుగు పథకం కింద ఉచితంగా కళ్ళజోడ్లను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. పసలమంథ పాఠశాలలో ఆరు మంది విద్యార్థు లకు మంజూరు కాగా వాటిని ఎంపీపీ చేతుల మీదుగా అందించారు . ఈ కార్యక్రమంలో ఆయనతో కలికి సర్పంచ్ రాంచంద్రప్ప,వైస్‌సర్పంచ్‌రమణప్పపాఠశాలచేర్మన్‌చిరూపాపాల్గొన్నారు.

జగనన్న పక్కా గృహాల పరిశీలన

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలం లోని మన్నూరు, చుట్టి, పచ్చరుచేను గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న జగనన్న పక్కా గృహాల పురోగతిని హౌసింగ్ ఈ ఈ మోహన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులు కు సూచించారు. ఇంకా నిర్మాణానికి డబ్బులు లేక మొదలుపెట్టని గృహాలకు జగనన్న లేబౌట్ లో అయితే 20000 సొంత స్థలంలో నిర్మించుకుంటున్న వారికి 40000 రూపాయలు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా జగనమోహన్ రెడ్డి ప్రభుత్వం ఇస్తుందని దీనిని సద్వినియోగం చేసుకుని గృహాలు నిర్మించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ జహీరుద్దీన్,ఏ ఈ మన పాటి రాజా వర్క్ ఇన్స్పెక్టర్ పెంచలయ్య తదితరులు ఉన్నారు

తొండవాడ గంగమ్మకు చెవిరెడ్డి సారె

ప్రత్యేక పూజలు నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పించారు. బుధవారం తొండవాడలో గంగ జాతర వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారె సమర్పించేందుకు విచ్చేసిన మోహిత్‌రెడ్డి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు సైతం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మ వారికి సారె సమర్పించిన మోహిత్ రెడ్డి ఆలయంలో దర్శనానంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి, పాడి పం టలు సమృద్ధి చెందాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వ దించాలని ప్రార్థించారు. మోహిత్ రెడ్డి వెంట సర్పంచ్ మల్లం దీపి కారెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, వైస్ ఎంపీపీ నిరంజన్, ఉప సర్పంచ్ బొందు సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గంగమ్మ తల్లిని దర్శించుకున్న పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, తొండవాడ పంచాయితీలో బుధవారం నడివీధి గంగమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు, అర్చకులు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందించారు. పులివర్తి సుధారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామస్తులు సంతోషంగా ఉండాలని, గ్రామా న్ని దుష్టశక్తుల నుంచి రక్షించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కుమార్ రాజారెడ్డి, తపసి సత్యనారాయణ రెడ్డి, బుజ్జి రెడ్డి, జగన్మోహన్ నాయుడు,కన్నయ్య నాయుడు, గిరిధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,హరి నాయుడు, వెంకటముని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణ విద్య సంస్థ విజయోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : ఐఐటి- జెఈఈ 2023లో ఓపెన్ కేటగిరీ లో జాతీయ స్థాయిలో మొదటి వందలోపు మూడు ర్యాంకులతో పాటు 100కు పైగా ఐఐటి, ఎన్ఐటి సీట్లు సాధించిన సందర్భంగా తిరుపతి నారాయణ విద్యాసంస్థలు శ్రీనివాస మంగాపురం క్యాంపస్ లో దాదాపు ఐదు వేల మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు నారాయణ విద్యాసంస్థల మ్యానేజింగ్ డైరెక్టర్ డాక్టర్.సింధూర నారాయణ, అకాడమిక్ హెడ్ డాక్టర్.ప్రమీల, డిజియం కొండలరావు లు పాల్గొని విద్యార్థులను అభినందించారు. జాతీయ స్థాయిలో 34వ ర్యాంకు సాధించిన బాబు సుజన్ రెడ్డిని 5 లక్షలు,71వ ర్యాంకు సాధించిన మిఖిల్ కు 4 లక్షలు,90 వ ర్యాంకు సాధించిన శశాంక్ రెడ్డిని 4 లక్షలరివార్డుతో సత్కరించారు. సీట్లు సాధించిన విద్యార్థులను ,అధ్యా పకులను,మొమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు ,ప్రిన్సిపల్స్,ఏ.జి.ఏంలు,అధ్యాపక,అధ్యాపకేతరసిబ్బందిపాల్గొన్నారు.

చిరుతపులి నుంచి కాపాడండి...

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల నగర్ పంచాయతీ పరిధిలోని శేషాచల నగర్, హరిత కాలనీ, తుడా క్వార్టర్స్ ప్రాంతాల్లో చిరుత పులి సంచరిస్తూ కోళ్ళు, కుక్కలు, మేకలను చంపుతోందని చిరుత పులి నుంచి తమను కాపాడాలని అక్కడి మహిళలు చెవిరెడ్డి లక్ష్మీ దృష్టికి తీసుకువచ్చారు. ఆ విషయంపై స్పందించిన ఆమె అటవీ అధికారులను పంపించి వీలైనంత త్వరగా చిరుతను పట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ఆ వెంటనే తన భర్త ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సమాచారం అందించడంతో ఆప్రాంతంలో రక్షణ చర్యలు చేపట్టాలని అటవీ అధికారులను ఆదేశించడంతో అధికారుల్లో చలనం వచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఒకింత సంతృప్తి వ్యక్తంచేశారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

జగనన్న సురక్షతో... ప్రజల వద్దకే పాలన

ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన దిశగా జగనన్న సురక్ష కార్యక్ర మానికి శ్రీకారం చుట్టామని తిరుపతి రూరల్ ఎంపీపీ, 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని యోగిమల్లవరం, గొల్లపల్లి పంచాయతీలలో "జగనన్న సురక్ష" కార్యక్ర మాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోందన్నారు. గతంలో ప్రజలు కార్యాలయాలు,అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేద న్నారు. కానీ,నేడు వాలంటీర్ ప్రతి ఇంటికి వచ్చి ప్రతి కుటుంబానికి అవసరమైన దరఖాస్తులు చేయించి సర్టిఫికెట్లు జారీకి చర్యలు చేపట్టారని వివరించారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తుదారులకు 881 సర్టిఫికెట్ల జారీ చేశారు. మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయని వెల్లడించారు. మెరుగైన విద్య, వైద్యం,మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. వివిధ పథకాల అమలుతో బడుగు ,బలహీన వర్గాల జీవితాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారని తెలిపారు .జగనన్న అమ్మఒడి,వసతి దీవెన, చేదోడు, తోడు,వైఎస్ఆర్ చేయూత వాహన మిత్ర,ఈబీసీ నేస్తం వంటి పథకాలు అమలుతో ఇతర రాష్ట్రాలకు ఏపీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాజధాని ప్రాంతానికి కేంద్రీకృతమైన సచివాలయ వ్యవస్థను గ్రామాల్లోకి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. పాలన వికేంద్రీకరణతో సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని వివరించారు. ప్రసంగం ప్రారంభంలో ఈ సభకు విచ్చేసిన అక్కచెల్లెమ్మలు,అన్నదమ్ముళ్ళకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అంటూ వ్యాఖ్యానించారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా శ్రమిస్తున్న సీఎం జగనన్న పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తానన్నారు. భావి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం పరితపిస్తున్న మన సీఎం జగనన్నను మరో మారు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి,యశోద, ఎంపిడిఓ వెంకట నారాయణ, తహశీల్దార్ చంద్రమోహన్, ఎంపీటీసీ,సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీ ఆత్మీయ పలకరింపు

- చిరుతపులి నుంచి కాపాడాలని మహిళల వేడుకోలు



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పల్లెల్లో తిరుగుతూ ప్రజల బాగోగులు తెలుసుకునేందుకు చంద్ర గిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపలో ఆత్మీయ పలు కరిం పు కార్యక్రమం అట్టహాసంగా ప్రా రంభమైంది. తిరుపతి రూరల్ మండలం తిరుమలనగర్ పంచాయతీ శేషాచలనగర్ నుంచి గడప గడపకు వెళ్లి తన బిడ్డను ఆశీర్వదించి, ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆమె అక్కడి మహిళ లకు నమస్కరిస్తూ గడపగడపకు వెళ్లారు. శేషాచల నగర్ వాసులతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకోవడంతో పాటు యోగక్షేమాల గురించి అడగి తెలుసుకున్నారు. తమ ఇంటి ముందుకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మీకి నుదుటన కుం కుమబొట్టు పెట్టి సాదరంగా ఆహ్వానిస్తూ తమ కష్టాలు పంచుకున్నారు. అడగకుండానే అన్నీ ఇచ్చే చెవిరెడ్డి వంటి వ్యక్తి నాయకుడుగా మాకు ఉంటే చాలని చెప్పడంతో ఈ సారి ఎన్నికల్లో చెవిరెడ్డి స్థానంలో ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పోటీ చేస్తున్నారని ఆమె అక్కడి ప్రజలకు వివరి ంచారు. తన బిడ్డను మీ బిడ్డగా ఆదరించి విజయం దిశగా నడిపిం చాలని అభ్యర్థించారు. అదేవి ధంగా అక్కడి కాలనీ వాసులు తాగునీరు, మురుగునీటి కాలువల పరిశుభ్రత చేయాలని కోరడంతో అక్కడి పంచాయతీ అధికారులు ఆసమస్యను సత్వరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీచేయాలి:ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - తిరుపతి : జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో నిరుద్యోగ సమస్యలపై చర్చించి రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని దీనికి సంబంధించి శ్వేత పత్రం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తిరవి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న రెండు లక్షల 35000 పోస్టులని భర్తీచ యాలి. మెగా డీఎస్సీ విడుదల చేయాలి. ఎస్సై కానిస్టేబుల్ నిరుద్యో గులతో భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కత్తి రవి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 35వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మబలికి నాలుగేళ్లు దాటుతున్నా సీఎం జగన్ వాటిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ వార్డు సచివా లయ ఉద్యోగాలు, ఔట్సోర్సి ంగ్ కాంట్రాక్టు, ఏపీపీఎస్సీ ద్వారా 4,594 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసారన్నారు. ఖాళీగా ఉన్న ఏపీ పీఎస్సీ గ్రూప్ 1,2,4 తోపాటు ఎగ్జిక్యూటివ్ ,నాన్ ఎడ్యుకేట్, ఇంజ నీరింగ్ , పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ కళాశాల ,విశ్వవిద్యాలయ అధ్యాపకుల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ జిల్లా సహా య మల్లికార్జున్ వెంకటగిరి నాయకులు జైకృష్ణసాయి జావిద్ ఆసిఫ్ వెంకటేష్ కళ్యాణ్ ముఖేష్ చిరంజీవి చిన్న పుల్లయ్య నవీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమేష్ వైద్య సేవలు మరువలేం

వీడ్కోలు కార్యక్రమంలో ప్రభుత్వఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సురేష్



విశాలాంధ్ర- సత్యవేడు: ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యాధికారిగా పనిచేస్తూ బదిలీ అయిన డాక్టర్ రమేష్ వైద్య సేవలు మరువలేమని సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సురేష్ చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బదిలీ అయిన డాక్టర్ రమేష్ కు వైద్యులు,ఆరోగ్య సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సురేష్ మాట్లాడుతూ డాక్టర్ రమేష్ అందించిన వైద్య సేవలు అందరికీ స్ఫూర్తిదాయక మన్నారు. దీంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందితో ఎప్పుడు కూడా స్నేహ సంబంధాలను కొనసాగించారన్నారు. ఎంఈఓ రవి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన కరోనా కేసులకు సంబంధించి పర్యవేక్షించే బాధ్యతను తనకు అప్పగించడంతో అప్పట్లో డాక్టర్ రమేష్ వైద్య సేవలు కల్లారా చూడడం జరిగింది అన్నారు. బదిలీ అయినా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ కమ్యూనిటీ వైద్యశాలలో ఆరోగ్య సిబ్బంది సహకారం వల్లే తాను 15 సంవత్సరాలుగా రోగులకు వైద్య సేవలు అందించే భాగ్యం కలిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కూడా ఆస్పత్రిలోనే సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తూ దిశా నిర్దేశం చేసినట్టు ఆయన గుర్తు చేశారు. కోవిడ్ నేపథ్యంలో కరోనా కేసులకు సంబంధించి సరైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవ చూపడం వల్ల ఆసుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, బెడ్లు వంటివి శ్రీసిటీలో నడుస్తున్న పలు కంపెనీలు వితరణ చేయడం జరిగిందన్నారు. శ్రీసిటీ యాజమాన్యం సహకారం తోడవడం వల్లే ఇది సాధ్యపడిందన్నారు. తదనంతరం వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో బదిలీ అయినా డాక్టర్ రమేష్,వంటి వైద్యాధికారి ప్రతిభా చౌదరికి ఆరోగ్య సిబ్బంది పూల మాలలు వేసి సాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి ,చిన్న బ్బ, మునికృష్ణ తదితరులు కూడా బదిలీ అయిన వైద్యులను సన్మానించారు.

మొక్కలు నాటిన స్కౌట్స్ అండ్ గైడ్స్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అజాదికా అమృత మహోత్సవంను పురస్కరించుకుని రేణిగుంట ఎయిర్ పోర్ట్ సమీపంలో నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ చేతుల మీదుగా నిర్వహించిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకాళహస్తి, తిరుపతి, తిరుచానూరు నుండి 200 మంది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొని మొక్కలు నాటారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్ర మంలో భాగంగా జాతీయ రహదారులకు ఇరువపులా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమానికి స్కౌట్స్ రాష్ట్ర కార్యనిర్వాహక కమీషనర్ కోటేశ్వరరావు, స్కౌట్స్ మాస్టర్లు వెంకటేశు, అజారుద్దీన్, సుబ్బు, వెంకి, లీడర్లు మహేంద్ర, విద్య, మణికంఠ, గైడ్ కెప్టన్లు సావిత్రి, సులోచన, స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

జనాభా నియంత్రణపై అవగాహన సదస్సు



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆశ కార్యకర్తలకు శ్రీసిటీ-మోండలేజ్ (ప్రముఖ చాక్లెట్ తయారీ కంపెనీ)- సేవ్ ది చిల్డ్రన్ ఆధ్వర్యంలో డాక్టర్ కే మాధవి, డాక్టర్ దివాకర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రతి ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ప్రపంచ కార్యక్రమం. మానవుల పెరుగుతున్న జనాభా చాలా ఆందోళన కలిగించే విషయంగా పేర్కొనబడింది. అందుకే ప్రపంచ జనాభాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, పర్యావరణ పరిణామాల వంటి ప్రబలమైన సమస్యలను విశ్లేషించడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు. పునరుత్పత్తి, ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, స్థిరమైన అభివృద్ధి వంటి జనాభా-సంబంధిత ఆందోళనలను పరిష్కరించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి ఈ ముఖ్యమైన దినోత్సవం ఐక్యరాజ్యసమితిచే స్థాపించబడింది. జనాభా డైనమిక్స్ అందించే సవాళ్లు, అవకాశాలను గుర్తించడం ద్వారా, ప్రపంచ జనాభా దినోత్సవం ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు చర్చల్లో పాల్గొనడానికి, చర్య తీసుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు, మోండలేజ్-సేవ్ ది చిల్డ్రన్ అసిస్టెంట్ మేనేజర్ బాలాజీ కోఆర్డినేటర్ హేమంత్ మరియు సిబ్బంది హరి కళాజాత కళాబృందం రెడ్డప్పచే రేఖ చిత్రం ప్రదర్శన కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు పోటీలు నిర్వహించి మొదటి రెండవ మూడవ శ్రేణిలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. రెడ్డెప్ప మరియు హరి కళాబృందం వారిచే జనాభా పెరుగుదల నియంత్రణ అవగాహనా పాటల కార్యక్రమం జరిగింది. తరువాత మొదటి, రెండవ మరియు మూడవ శ్రేణిల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు బుజ్జిబాబు మండల పరిషత్ కార్యాలయం సుపర్ డెంట్ త్రివిక్రమరావు, సి. హెచ్.ఓ వెంకటేశులు సూపర్ వైజర్ లు,గౌరీ,జ్యోతి ఆరోగ్య కార్యకర్తలు సిబ్బంది, మోండలేజ్-సేవ్ ది చిల్డ్రన్ అసిస్టెంట్ మేనేజర్ బాలాజీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, చుట్టు పక్కల ప్రాంత ప్రజలు,మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వేలం ప్రకటన

బాలాయపల్లి మండల కార్యాలయ పాత భవనమును కూల్చివేయగా వచ్చిన స్క్రాపు అనగా చెక్కలు,ఇనుప ముక్కలు తేది 19.07.2023న ఉదయం 11 గంటలకు మండల కార్యాలయంలో బహిరంగ వేలము వేయబడును. కావున వేలములో పాడదలచిన వారు ఐదు వేల రూపాయలు ధరావత్తు చెల్లించవలను. మండల అభివృద్ధి అధికారి, బాలాయపల్లి వారి పేరు మీద డి. డి తీసి వేలంపాట ముందు రోజు అనగా తేది 18.07.2023 సాయంత్రం 4 గంటల లోపల చెల్లించవలెను

సం/- మండల అభివృద్ధి అధికారి, బాలాయపల్లి, తిరుపతి జిల్లా